ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 09.07.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు.

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు మెల్‌బోర్న్ లో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపుతారు.

2. రైతుల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

3. భారత్-మయన్మార్ ద్వైపాక్షిక భద్రతా సహకారాన్ని పెంపొందించుకోవడంతో పాటు వివిధ అంశాలపై నిన్న న్యూఢిల్లీలో జరిగిన 23వ జాతీయ స్థాయి సమావేశంలో ఇరు దేశాలు చర్చించాయి.

4. ఐదు T20 మ్యాచ్‌ల పురుషుల క్రికెట్ సిరీస్‌లో భాగంగా ఈరోజు రాత్రి బ్రిస్టల్‌లో జరిగే నాలుగో మ్యాచ్ లో భారత జట్టు, ఇంగ్లాండ్ జట్టుతో తలపడుతుంది.

--------------------------------

**PM - AUSTRALIA VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు మెల్‌బోర్న్ లో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపుతారు. వాణిజ్యం, రక్షణ, సాంకేతికతలు, విద్య , ప్రజా సంబంధాల బలోపేతంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. మోదీ భారత్-ఆస్ట్రేలియా సీఈఓల వేదికలో పాల్గొనడంతో పాటు, మెల్‌బోర్న్ లో ప్రవాస భారతీయులు నిర్వహించే కార్యక్రమంలో ప్రసంగిస్తారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆహ్వానం మేరకు 3 రోజుల పర్యటన నిమిత్తం మోదీ నిన్న సాయంత్రం మెల్‌బోర్న్ చేరుకున్నారు.

మెల్‌బోర్న్ లో తనకు లభించిన ఘన స్వాగతానికి మోదీ భారతీయ సమాజానికి ధన్యవాదాలు తెలిపారు. చలిని సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రవాస భారతీయులు భారత్ మాతా కీ జై, మోదీ, మోదీ నినాదాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియన్-ఇండియా ఆర్కెస్ట్రా మా తుజే సలామ్ పాటను ఆలపించడాన్ని మోదీ ప్రత్యేకంగా ప్రశంసించారు.

ఆస్ట్రేలియాలో భారత హైకమిషనర్ నగేష్ సింగ్ మాట్లాడుతూ, గత దశాబ్దంలో ప్రధానమంత్రికి ఇది మూడో ఆస్ట్రేలియా పర్యటన అని, ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు.

**NSD**

-----------------------

**RAJNATH-AGRI CONCLAVE**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం రైతుల సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన అగ్రికల్చర్ లీడర్‌షిప్ కాన్క్లేవ్ 2026 ముగింపు సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మద్దతు ధరల పెంపు, పిఎం-కిసాన్ సాయం, ఫసల్ బీమా యోజనా, రికార్డు స్థాయి వ్యవసాయ రుణాలు, ఎరువులపై 13 లక్షల కోట్ల రూపాయల సబ్సిడీల ద్వారా రైతుల ఆదాయం పెంచేందుకు ఖర్చులు తగ్గించేందుకు ప్రభుత్వం శ్రమిస్తోందని పేర్కొన్నారు.

దేశ జాతీయ భద్రత, స్వయంప్రతిపత్తి, సార్వభౌమాధికారాలకు ఆహార భద్రతే పునాది అని మంత్రి అన్నారు. సరిహద్దుల్లో సైనికుడు, పొలంలో రైతు ఇద్దరూ దేశ గౌరవాన్ని కాపాడే ఒకే జాతీయ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారని చెప్పారు. నేటి యువత వ్యవసాయాన్ని నూతన కోణంలో చూడాలని, తమ ఆవిష్కరణలు, నైపుణ్యాల ద్వారా ఆధునిక, సమర్థవంతమైన, పర్యావరణహిత వ్యవసాయ రంగాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు.

**NSD**

-----------------------

**JAISHANKAR-KUWAIT FM**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న  కువైట్‌లో ఆ దేశ విదేశాంగ మంత్రి షేక్ జర్రా జాబెర్ అల్-అహ్మద్ అల్-సబాత్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న పరిస్థితులపై చర్చించినట్లు జైశంకర్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. కువైట్‌లో ఉన్న ప్రవాస భారతీయుల సంక్షేమానికి, భద్రతకు  తీసుకుంటున్న చర్యలకు కువైట్ విదేశాంగ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, సాంకేతికత, ఆహార భద్రత ,ఆరోగ్య రంగాలపై దృష్టి సారిస్తూ రెండు దేశాల మధ్య సహకారంపై  సమీక్షించామనీ . భవిష్యత్తులో భారత్-కువైట్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని విదేశాంగ మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

**NSD**

-----------------------

**GADKARI-DELHI-MUMBAI EXPRESS**

ఢిల్లీ-ముంబై ఎక్స్ ప్రెస్‌వే పనులు దాదాపు 80 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. రాబోయే రెండేళ్లలో ప్రయాణికులు ఢిల్లీ నుండి ముంబైలోని నారీమన్ పాయింట్, జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ కు కేవలం 12 గంటల్లో చేరుకోవచ్చన్నారు.

బూందీలోని లబన్ ఇంటర్‌చేంజ్ నుండి కోటా వరకు 90 కిలోమీటర్ల ఎక్స్ ప్రెస్‌వే మార్గాన్ని తనిఖీ చేసిన అనంతరం, కోటాలోని దారా టన్నెల్ సమీపంలో జరిగిన బహిరంగ సభలో గడ్కరీ మాట్లాడుతూ.... మేము ఏది హామీ ఇస్తామో, దానిని నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రితో పాటు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ పాల్గొన్నారు.

**NSD**

-----------------------

**PRALHAD JOSHI-STATES**

కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఆహార భద్రతపై వివిధ రాష్ట్రాల మంత్రులతో న్యూఢిల్లీలో చర్చించారు. కేరళ ఆహార మంత్రి అనూప్ జాకోబ్‌తో జరిగిన భేటీలో ధాన్యం సేకరణ, ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతంపై చర్చించారు. అలాగే,

కర్ణాటక ఆహార మంత్రి కే.హెచ్. మునియప్పతో సమావేశమై పాత మద్దతు ధర పథకం నిధులపై చర్చించారు. అంతకుముందు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రతినిధి బృందం ప్రహ్లాద్ జోషిని కలిసింది. రాష్ట్రంలో ధాన్యం దిగుబడి పెరిగినందున, రైతులకు మేలు చేసేలా సేకరణ లక్ష్యాన్ని పెంచాలని వారు కోరారు. ఈ ప్రతిపాదనను నిబంధనల ప్రకారం పరిశీలించాలని అధికారులను మంత్రి జోషి ఆదేశించారు.

**NSD**

----------------------

**SHIVRAJ - REVIEW MEETING ELNINO:**

ఎల్ నినో ప్రభావంపై న్యూఢిల్లీలో జరిగిన ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశానికి వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇటీవలి కాలంలో దేశంలోని పలు ప్రాంతాల్లో మంచి వర్షాలు కురవడంతో వర్షపాతం లోటు ఉన్న జిల్లాల సంఖ్య 262 నుంచి 178కి తగ్గిందని తెలిపారు. జూన్‌లో 33 శాతం వర్షపాతం లోటు నమోదు కాగా, జులైలో రుతుపవనాల పరిస్థితి మెరుగుపడిందని, దీంతో మొత్తం లోటు 24 శాతానికి తగ్గిందని చెప్పారు.

**బైట్ ... శివరాజ్ సింగ్ చౌహాన్**

మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, బీహార్, జార్ఖండ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లో పరిస్థితులను కేంద్రం నిశితంగా పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు. జూలై నెలలో వర్షాలు మరింత ఊపందుకుంటాయని, తద్వారా ఖరీఫ్ విత్తే పనులు వేగవంతం అవుతాయని చౌహాన్ విశ్వాసం వ్యక్తం చేశారు.

**NSD**

----------------------

**INDIA-MYANMAR MEET**

భారత్-మయన్మార్ ద్వైపాక్షిక భద్రతా సహకారాన్ని పెంపొందించుకోవడంతో పాటు వివిధ అంశాలపై నిన్న న్యూఢిల్లీలో జరిగినన 23వ జాతీయ స్థాయి సమావేశంలో చర్చించాయి. ఉగ్రవాదం, వేర్పాటువాదం, మత్తుపదార్థాల అక్రమ రవాణా, ఆయుధాలు, మానవ అక్రమ

రవాణా, సైబర్ నేరాలు వంటి అంతర్జాతీయ నేరాలను అరికట్టడానికి పరస్పర సహకారంపై చర్చలు జరిపాయి.
సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం, భద్రతలను కాపాడటం ఎంతో కీలకమని ఇరుపక్షాలు పునరుద్ఘాటించాయి. తమ భూభాగాన్ని భారత భద్రతా ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉపయోగించనివ్వమని మయన్మార్ హామీ ఇచ్చింది. అలాగే కళాదాన్ మల్టీ-మోడల్ ప్రాజెక్ట్, భారత్-మయన్మార్-థాయిలాండ్ త్రైపాక్షిక రహదారి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయడానికి కలిసి పనిచేయాలని నిర్ణయించాయి.
నేబర్‌హుడ్ ఫస్ట్, యాక్ట్ ఈస్ట్, మహాసాగర్  విధానాలలో మయన్మార్ కీలక పాత్ర పోషిస్తుందని భారత్ స్పష్టం చేసింది. భారత బృందానికి హోం కార్యదర్శి గోవింద్ మోహన్, మయన్మార్ బృందానికి ఆ దేశ హోంశాఖ డిప్యూటీ మంత్రి మేజర్ జనరల్ మిన్ తు నాయకత్వం వహించారు.

**NSD**

-----------------------

**AP-TOBACCO COMPANIES**

రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు, పొగాకు కంపెనీలు వెంటనే కనీస మద్దతు ధరకు సేకరణ ప్రక్రియను ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అమరావతి సచివాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షలో, పొగాకు ధర కిలోకు 200 రూపాయల కంటే తగ్గకూడదని స్పష్టం చేస్తూ, వేలం ప్రక్రియను వేగవంతం చేయాలని కంపెనీలను కోరారు. పొగాకు బోర్డు పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, కర్ణాటకలో కొనుగోళ్లు సాధారణంగా జరుగుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో ఆలస్యం కావడంపై ప్రశ్నించారు. సేకరణ హామీలను నిలబెట్టుకోని కంపెనీలపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దీనిపై స్పందించిన కంపెనీల ప్రతినిధులు కొనుగోళ్లు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

**NSD**

-----------------------

**REV. AGRI-KHOPRA MANGOES**

తమిళనాడు రైతు ప్రయోజనాలను కాపాడేందుకు కొబ్బరి, తోతాపురి మామిడి పండ్ల సేకరణకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మార్కెట్ హెచ్చుతగ్గుల వల్ల రైతులు నష్టపోకుండా, వారికి

మంచి ధర లభించేలా చూసేందుకు ఈ నిర్ణయం ఉపకరిస్తుందని వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది.

ధరల మద్దతు పథకం ద్వారా కనీస మద్దతు ధర వద్ద రాష్ట్రంలో 87 వేల మెట్రిక్ టన్నులకు పైగా ఎండు కొబ్బరిని సేకరిస్తారు. దీని మొత్తం విలువ వెయ్యి కోట్ల రూపాయలకు పైగా ఉంటుంది. అలాగే, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ కింద క్వింటాల్‌కు వెయ్యి రూపాయల కంటే ఎక్కువ ధరతో 96 వేల మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడి పండ్లను సేకరించనున్నారు. ఈ నిర్ణయాలు తమిళనాడు రైతులకు పెద్ద ఉపశమనం కలిగిస్తూ, వారి ఆదాయాన్ని పెంచడానికి ,గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి దోహదపడుతుందని ఆ శాఖ తెలిపింది.

**NSD**

**----------------------**

**US-IRAN-STRIKES**

హోర్ముజ్ జలసంధిలో ఇరాన్.. నౌకలపై దాడి అనంతరం ఆ దేశంపై మరోసారి వైమానిక దాడులు నిర్వహిస్తున్నట్లు అమెరికా సైన్యం ప్రకటించింది. ఇరాన్ దాడులు సీజ్‌ఫైర్ ముగింపునకు సంకేతమని ట్రంప్ హెచ్చరించిన కొద్ది గంటల్లోనే ఈ ప్రకటన వచ్చింది. అయితే, ఈ ఘర్షణలు పూర్తిస్థాయి యుద్ధానికి దారితీయవని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ దాడి నేపథ్యంలో ఇరాన్ దక్షిణ తీర ప్రాంత నగరాల్లో భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు అక్కడి మీడియా తెలిపింది.

**NSD**

**----------------------**

**IMD-WEATHER**

అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, బీహార్, తూర్పు రాజస్థాన్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం , ఉత్తర ప్రదేశ్‌లలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు  భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.రాబోయే రెండు రోజుల్లో ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా, మధ్య మహారాష్ట్రల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ అంచనా వేసింది.

**NSD**

**----------------------**

**CRICKET-T20I-INDIA**

ఐదు T20 మ్యాచ్‌ల పురుషుల క్రికెట్ సిరీస్‌లో భాగంగా ఈరోజు రాత్రి బ్రిస్టల్‌లో జరిగే నాలుగో మ్యాచ్ లో భారత జట్టుస, ఇంగ్లాండ్ జట్టుతో తలపడుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 10 గంటలకు ప్రారంభమవుతుంది. ప్రస్తుతం భారత్ సిరీస్‌లో 0-2తో వెనుకబడి ఉన్నందున, సిరీస్‌లో నిలవాలంటే ఈ మ్యాచ్‌లో ఖచ్చితంగా గెలవాల్సిందే.

**NSD**

----------------------

**BS** **EP-I**
**08.07.2026**
**JAISHANKAR-KUWAIT FM**

External Affairs Minister Dr S Jaishankar today met his Kuwaiti counterpart Sheikh Jarrah Jaber Al-Ahmad Al-Sabah in Kuwait. In a social media post, Dr Jaishankar said, they discussed the impact of Gulf conflict on the region. He conveyed appreciation for ensuring the well-being of Indian community. They jointly assessed the cooperation focusing on energy, trade, investments, defence, technology, food security and health domains. The External Affairs Minister expressed confidence that India-Kuwait Strategic Partnership will continue to strengthen in times to come.

**<><>ANUPAM/2034**

**BS** **EP-I** **08.07.2026**
**PRALHAD JOSHI-STATES**

Union Minister of Consumer Affairs, Food and Public Distribution Pralhad Joshi today met Ministers and representatives from various states in New Delhi to discuss food security concerns. In a series of social media post, Mr Joshi said that he met Kerala's Minister for Food and Civil Supplies, Anoop Jacob to discuss key issues concerning food security, the Public Distribution System, consumer affairs and legal metrology in the State. They deliberated on paddy procurement and related matters, along with measures to strengthen the Public Distribution System and consumer protection. During the meeting, Mr Joshi urged Kerala Government to adopt the rightful beneficiary targeting methodology followed by other States to ensure that food support reaches only genuine and eligible beneficiaries. He assured that the issues raised will be examined in accordance with the existing policy framework.

The Consumer Affairs Minister also met Karnataka's Minister of Food and Civil Supplies, K. H. Muniyappa and discussed matters related to the state's Food and Civil Supplies Department. Discussions were held regarding the grants under the previous year's MSP scheme.

Earlier in the day, Mr Joshi met a delegation led by Union Minister G Kishan Reddy to discuss Telangana's paddy procurement requirements. The delegation highlighted the State's rising production and sought consideration for enhancing the procurement target to ensure better support for farmers. It also expressed appreciation for the Centre's consistent support to Telangana through timely policy interventions and procurement-related decisions over the years. The Union Minister has asked the Department to examine the proposal in detail and assess its feasibility in accordance with the prevailing guidelines.

**<><>ANUPAM/RISHU/2053 HRS**

**SJA NP-I**

**08.07.2026**

**RAJNATH-AGRI CONCLAVE**

Defence Minister Rajnath Singh has said that under the leadership of Prime Minister Narendra Modi, the government is continuously working for the empowerment of farmers. Addressing the Valedictory Session of the Agriculture Leadership Conclave 2026 in New Delhi this evening, Mr Singh said, with initiatives like the historic increase in MSP, economic assistance under PM-KISAN, protective shield through PM Fasal Bima Yojana, record agricultural credit, 13 lakh crore rupees subsidies on fertilizers, government is working to increase farmers' income, reduce costs and make agriculture self-reliant.

The Minister said, Food Security is the foundation of the country's National Security, Strategic Autonomy, and Sovereignty. He said, it can be said that the soldier deployed at the border and the farmer toiling in the field are both fulfilling the same national duty, which is to protect the self-respect of the nation.

Mr Singh said, the youth of the country need to view agriculture from a new perspective. He said, through their innovation, skills, and entrepreneurship, the youth can contribute to build an agricultural system that is modern, self-reliant, smart, nature-friendly and sustainable.

**<><>ANUPAM/2208 HRS**

**SJA** **NP-1**
**08.07.2026**

**GADKARI-DELHI-MUMBAI EXPRESS**

Union Minister for Road Transport and Highways, Nitin Gadkari, said today that nearly 80 per cent of the DelhiMumbai Expressway has been completed at a cost of Rs 1.10 lakh crore, and the remaining work is progressing rapidly. He added that within the next two years, commuters will be able to travel from Delhi to Nariman Point and the Jawaharlal Nehru Port in Mumbai in just 12 hours. Addressing a public gathering near the Dara Tunnel in Kota after inspecting a 90-km stretch of the expressway from the Laban Interchange in Bundi to Kota, Gadkari said, "We deliver what we promise. That is our hallmark." Union Minister Gadkari was accompanied by the Lok Sabha Speaker Om Birla and Rajasthan Chief Minister Bhajan Lal Sharma.

**<><><>SJA/ IANS/2314 HRS**

**SHUKLA** **MP-I** **09.07.2026**
**AP-TOBACCO COMPANIES**

Andhra Pradesh Chief Minister N. Chandrababu Naidu has directed tobacco companies to immediately begin procurement operations at the Minimum Support Price to protect farmers' interests and restore their confidence.

Reviewing tobacco procurement with officials and traders at the Secretariat in Amaravati, the Chief Minister said the price of tobacco should not fall below 200 rupees per kilogram and asked companies to expedite the auction process. Expressing displeasure over the functioning of the Tobacco Board, he questioned the slow pace of procurement in Andhra Pradesh despite normal purchases in neighbouring Karnataka.

Mr. Naidu reviewed the procurement commitments of 28 companies and warned that firms failing to honour their procurement indents would face action.

Officials informed that companies had placed indents for 142 million

kilograms of tobacco, while production reached 232 million kilograms, resulting in oversupply and slower procurement. Company representatives attributed the situation to excess production and declining exports but assured the Chief Minister that procurement would continue.

Ministers K. Atchannaidu, A. Ramanarayana Reddy, G.Ravi Kumar and D. Bala Veera Anjaneya Swamy attended the review meeting.

**CB/Allu Murali, VIJYAWADA, MAIL/0436**

**SHUKLA** **MP-1**

**09.07.2026**

**INDIA-MYANMAR MEET**

India and Myanmar have discussed bilateral security cooperation and reviewed progress under bilateral dialogue mechanisms. The two-day 23rd National Level Meeting between India and Myanmar concluded in New Delhi yesterday. Ministry of Home Affairs said that the two sides discussed cooperation in combating transnational crimes, including terrorism, insurgency, narcotics trafficking, arms smuggling, human trafficking, wildlife trafficking, cybercrime and other forms of organised crime. They also agreed to enhance intelligence sharing and operational coordination, and undertake capacity-building initiatives to address shared security challenges effectively. The meeting reaffirmed the importance attached by both countries to their longstanding friendship and close partnership and their shared commitment to further strengthen cooperation for the mutual benefit of the two countries.

They reviewed the prevailing security situation along the India-Myanmar border and reaffirmed the importance of maintaining peace, stability and security along the India-Myanmar border. Both sides underscored the importance of preventing the misuse of sovereign territory for activities inimical to their security interests. The Myanmar side assured that its territory would not be permitted to be used against India’s security interests. The two sides shared the importance of working closely towards the completion of Kaladan Multi-Modal Transit Transport project and the India-Myanmar-Thailand trilateral highway. The two sides agreed to continue close engagement and cooperation on security matters among relevant agencies through existing bilateral mechanisms, regular exchanges, training programmes and implementation of mutually agreed decisions.

The Indian side underlined that Myanmar occupies an important place

in India's Neighbourhood First, Act East and Mutual and Holistic Advancement for Security and Growth Across Regions (MAHASAGAR) policies. Home Secretary, Govind Mohan led the Indian delegation and Deputy Minister, Myanmar’s Ministry of Home Affairs, Major General Min Thu led the Myanmar delegation.

**CB/ANUPAM/RISHU/0439**

**SHUKLA** **MP-II**
**09.07.2026**

**PM - AUSTRALIA VISIT**

Prime Minister Narendra Modi will hold talks with his Australian counterpart Anthony Albanese in Melbourne today. Discussions between the two leaders are expected to focus on strengthening cooperation in trade, defence, critical technologies, education and people-to-people ties. His visit is expected to provide fresh momentum to the India-Australia Comprehensive Strategic Partnership. Prime Minister Modi is also scheduled to participate in the India-Australia CEOs Forum and address business leaders from both countries. He will also interact with the Indian diaspora at a community event in Melbourne. Mr Modi arrived in Melbourne yesterday evening on a 3-day visit to Australia at the invitation of Australian Prime Minister. PM Modi arrived in Melbourne from Indonesia in the second leg of his three-nation tour.

Prime Minister thanked the Indian community in Melbourne for the warm welcome accorded to him, describing the reception as truly unforgettable. Braving the winter chill, members of the Indian diaspora gathered in large numbers outside the Prime Minister’s hotel, greeting him with chants of “Bharat Mata Ki Jai” and “Modi, Modi”. The welcome also featured cultural performances by local artists. Prime Minister also praised the Australian-India Orchestra for its rendition of ‘Maa Tujhe Salaam’, saying the performance reflected the role of music in strengthening people-to-people ties between the two countries.

India’s High Commissioner to Australia, Nagesh Singh, said Mr Modi’s third visit to Australia in a decade reflects the significant growth in bilateral relations over the past few years. Mr Singh said, evolving global circumstances have brought India and Australia closer, with both countries sharing common strategic interests and a wide-ranging partnership. The High Commissioner said cooperation between the two countries has

expanded across multiple sectors, reflecting the growing depth and diversity of India-Australia engagement.

**SUHAS R/MELBOURNE/MAIL/0523**

**SHUKLA MP-1**
**09.07.2026**

**REV. AGRI-KHOPRA MANGOES**

Centre has approved the procurement of Khopra and Totapuri mangoes from farmers in Tamil Nadu to safeguard farmers' interests. Union Ministry of Agriculture and Farmers' Welfare said that this will ensure better price realization for producers and protect them from distress sales caused by market fluctuations. The approval is based on the proposal submitted by Tamil Nadu. **Under the approval, over 87 thousand metric tonnes of Khopra will be procured in the state.** The entire procurement will be undertaken at the Minimum Support Price (MSP) under the Price Support Scheme. The total MSP value of the approved procurement is over one thousand crore rupees.

Further, procurement of over 96 thousand metric tonnes of Totapuri mangoes in Tamil Nadu during this year has received approval under the Market Intervention Scheme (MIS). The procurement will be carried out under the MIS, with the Market Intervention Price fixed over one thousand rupees per quintal. The intervention is aimed at ensuring that Totapuri mango growers receive fair and remunerative prices for their produce and are protected from having to sell at a loss due to sudden declines in market prices. The measure is expected to provide price stability, safeguard farmers' incomes, and ensure better returns for their produce.

The approval for large-scale procurement of both copra and Totapuri mangoes, along with MSP-backed support exceeding over one thousand crore rupees for copra, comes as a major relief for farmers in Tamil Nadu. Such interventions play a crucial role in enhancing farmers' incomes, strengthening the rural economy, and reinforcing confidence in the agricultural sector.

**CB/ANUPAM/RISHU/0525**

**SHUKLA MP-II**

**09.07.2026**

**CRICKET-T20I-INDIA**

In Men's Cricket, India will face England in the fourth T20 International of the five-match series at the County Ground in Bristol tonight. The match will begin at 10 PM IST.

India trails the series 0-2, making this a must-win game to stay alive. Captain Shreyas Iyer and head coach Gautam Gambhir are under pressure after India's heavy 125-run defeat in the third T20I match.

One of the biggest selection questions is whether Sanju Samson will return to the playing XI after missing the last two matches. India's batting has struggled throughout the series. Vice-captain Tilak Varma has failed to make an impact, while the bowling attack has also disappointed, with spinner Varun Chakaravarthy taking just one wicket so far.

England, led by Harry Brook, enters the match with confidence. Opener Phil Salt is back in form after scoring 70 in the last game, while fast bowlers Jofra Archer and Josh Tongue have troubled India's batters with their pace and bounce.

England will aim to seal the series with another victory, while India hopes to bounce back and force the contest into the final T20I in Southampton on Saturday.

Earlier, hosts England defeated India by 4 wickets in the second T20 International in Manchester. The first match between both the sides ended with no result due to rain.

**MAYUR/PTI/0540**

**BS** **EP-I**

**08.07.2026**

**IMD-WEATHER (with VC)**

The India Meteorological Department has said that conditions are favourable for further advance of southwest monsoon into remaining parts of North Arabian Sea, Rajasthan, Haryana and Punjab during the next two to three days. IMD has forecast heavy to very heavy rainfall over parts of Arunachal Pradesh, Assam, Meghalaya, Bihar, East Rajasthan, Madhya Pradesh, Sub Himalayan West Bengal, Sikkim and West Uttar Pradesh tomorrow. A Report from our correspondent:

**V/C-AKSHIT**

***The Met Department has predicted heavy rainfall over Delhi, Haryana, Chandigarh, Punjab, East Uttar Pradesh, Gujarat, Himachal Pradesh, Uttarakhand, Goa and Madhya Maharashtra over the next two days. Similar conditions are likely to prevail over Karnataka, Kerala, Mahe, Konkan, Nagaland, Manipur, Mizoram, Tripura, Punjab, Tamil Nadu, Puducherry and Karaikal till Friday. Delhi-NCR today witnessed a brief spell of rain, which brought relief to the people of the National Capital after days of warm and humid conditions. It transformed the city's weather into a pleasant and refreshing experience. According to the Meteorological Department, the Southwest monsoon continues to remain active over the region and further spells of rain are likely in the coming days. The Met Department has issued a Yellow Alert for light to moderate rain accompanied with thunderstorms and lightning for the city till tomorrow. With Rishu Jaiswal, Akshit Kumar Vedyan, Akashvani News, Delhi.***

**<><>AKSHIT/RISHU/2024 HRS**